
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 119 | గురువారం 20 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# దక్షిణాది ప్రగతికి సమష్టి అడుగులు

-- రాష్ట్రాల మధ్య సహకారంతోనే వికసిత్ భారత్ లక్ష్యం

-- 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దక్షిణాది రాష్ట్రాలు

-- ఏపీ పునర్విభజన చట్టంలో అపరిష్కృత అంశాలపై తక్షణ నిర్ణయం

-- 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు





**(అంకుశం, మహాబలిపురం (తమిళనాడు),ఆగస్టు 20):**
రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరస్పర సహకారం, సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు కలసికట్టుగా ముందుకు సాగితే భారతదేశ అభివద్ధికి మరింత బలమైన చోదకశక్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. 2047 నాటికి దక్షిణ భారత్ 10 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక వ్యవస్థగా ఎదిగే సామర్థ్యం ఉందన్నారు. తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. 24 అంశాలతో కూడిన ఎజెండాపై సమావేశంలో చర్చించారు. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివద్ధి గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం సాధించటమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ రైలు కారిడార్‌ను అభివద్ధి చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. అమరావతి--బెంగళూరు--చెన్నై నగరాలను అనుసంధానించే ఈ మార్గం మూడు రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతం ఇస్తుందని వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టుల ఏర్పాటు, దక్షిణ గ్రిడ్‌ను జాతీయ విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానం చేయడం, యూనివర్సిటీలు, ఇతర స్కిల్లింగ్ సంస్థలతో కలిసి సంయుక్త నైపుణ్యాభివద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రకతి విపత్తుల సమయంలో ఏ రాష్ట్రం ఒంటరిగా ఉండకుండా పరస్పర సహాయానికి ప్రత్యేక విపత్తు నిర్వహణ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించారు. దక్షిణాది ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఉత్తర భారతదేశంలోని ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థ యాత్ర సర్క్యూట్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం, మైసూరు వంటి ప్రాంతాలను వారణాసి, అయోధ్య, చార్ ధామ్ ప్రాంతాలతో అనుసంధానించడం ద్వారా దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రోత్సాహం కల్పించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిపాదన చేశారు. దేశ స్థూల ఉత్పత్తిలో దక్షిణాది - మిగతా2లో

# ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లపై స్టే ఎత్తివేతకు నిరాకరణ
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయన్న తెలంగాణ హైకోర్టు
- ఉచిత పథకాలకు నిధుల మళ్లింపు వల్ల అత్యవసర రంగాలపై ప్రభావం పడుతోందని వ్యాఖ్య
- నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే ఉచితాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని వ్యాఖ్య




**హైదారాబాద్**
తెలంగాణలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాల చట్టబద్ధత, ఉచిత పథకాలకు నిధుల వినియోగంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పథకాల నిధుల విడుదలపై ఉన్న మధ్యంతర స్టేను ఎత్తివేసేందుకు జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం నిరాకరించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'డేంజర్ బెల్స్' మోగుతున్నాయని హెచ్చరించిన ధర్మాసనం... పరిమితి లేకుండా ఉచిత పథకాలకు నిధులు మళ్లించడం వల్ల ఇతర అత్యవసర రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోందని వ్యాఖ్యానించింది. నీటిపారుదల, ఇతర - మిగతా3లో

# లోకేష్ రాజీనామా చేయాల్సిందే!

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత జీవోలు మారుస్తారా?


ఇందులో మతలబు ఏమిటి

అందుకే తమ హయాంలో నిర్వహించిన గ్రూప్--1పై తప్పుడు ఆరోపణలు

డీఎస్సీ అక్రమాలు, గ్రూప్--1 నియామకాలపై సీబీఐ విచారణకు సిద్ధమా

సీఎం చంద్రబాబుకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సవాల్

**(అంకుశం, తాడేపల్లి, ఆగస్టు 20):**
"జీవో నంబర్ 4, జీవో నంబర్ 47 ద్వారా గేట్లు ఎత్తారు. పోటీ పరీక్ష అవసరం లేకుండా నియామకాలకు మార్గం తెరిచారు. స్పోర్ట్స్ కోటాలో దాదాపు 372 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. రిక్రూట్‌మెంట్ పూర్తయిన తర్వాత జీవోలు 23, 56 ద్వారా మళ్లీ ఆ గేట్లు మూసేశారు. ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత జీవోలు ఎందుకు వెనక్కి తీసుకున్నారు?" అని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై ప్రశ్నిస్తే కూటమి ప్రభుత్వం గింజుకుంటోందే తప్ప.. తప్పును ఒప్పుకునే పరిస్థితిలో లేదని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. డీఎస్సీ అక్రమాలపై వైయస్ఆర్‌సీపీ పోరాటం చేస్తుండటంతోనే తమ హయాంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్--1 నియామకాలపై కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని ధ్వజమెత్తారు. డీఎస్సీ, గ్రూప్--1 వ్యవహారాల్లో వాస్తవాలు, అధికారిక రికార్డులు, కోర్టు ఆదేశాలను ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి - మిగతా2లో



# అప్పలరాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన వైయస్ జగన్

**(అంకుశం, తాడేపల్లి, ఆగస్టు 20):**
వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. 23 రోజుల పాటు శ్రీకాకుళం జైలులో ఉన్న సీదిరి అప్పలరాజుతో వైయస్ జగన్ ఆత్మీయంగా మాట్లాడి, జైలు నుంచి విడుదలైన అనంతరం ఎదురైన పరిస్థితుల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పలరాజుకు ధైర్యం చెప్పారు. రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ఉండాలని వైయస్ జగన్ సూచించారు. వైయస్ఆర్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎలాంటి పరిస్థితుల్లోనూ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని సీదిరి అప్పలరాజుకు భరోసా ఇచ్చారు. అప్పలరాజు కుటుంబ సభ్యులతోనూ వైయస్ జగన్ మాట్లాడి ధైర్యం చెప్పారు. కుటుంబానికి పార్టీ నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు కుటుంబ సభ్యులు వైయస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 20** టీటీడీ, జిల్లా, పోలీసుల సమన్వయ సమావేశంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ఈ ఏడాది అధిక మాసం కారణంగా తిరుమలలో రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండటంతో జిల్లా, పోలీసులు, టీటీడీ అధికారులు సమన్వయంతో పని చేసి కట్టుదిట్టమైన ప్రణాళికలతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర తెలిపారు. గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శ్రీవారి బ్రహ్మోత్సవాలపై అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీసుబ్బారాయుడులతో కలిసి ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై అదనపు ఈఓ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాణ్యతలో రాజీ పడకుండా రుచికరమైన అన్న ప్రసాదాలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేయాలన్నారు. భక్తుల భద్రతకు ఎలాంటి సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు 10 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్ గా పెట్టుకోవాలని చెప్పారు. గరుడ వాహనం రోజున అధిక మంది భక్తులకు దర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అందుకు తగిన విధంగా ఆర్టీసీ బస్సులను నడిపేలా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామివారికి నిస్వార్థంగా సేవలందించే శ్రీవారి సేవకులను గుర్తించి వారి సేవలను బ్రహ్మోత్సవాలకు వినియోగించుకోవాలని చెప్పారు. అనంతరం ఈవో అధికారులతో కలిసి శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధులను తనిఖీ చేసి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీల అనంతరం టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది అధిక మాసం కారణంగా





సెప్టెంబరులో సాలకట్ల, అక్టోబరులో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నందున జిల్లా యంత్రాంగం, పోలీసు, టీటీడీ విభాగాల మధ్య సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించి, మిగిలిన పనులను సెప్టెంబర్ 14లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఏటా తిరుమలకు పెరుగుతున్న భక్తుల సంఖ్య, ఇటీవల రథసప్తమి సందర్భంగా సుమారు 3.75 లక్షల మంది భక్తులు, 15 వేల వాహనాలు వచ్చిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని రాబోయే బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీపై ముందస్తు అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. తిరుమల, తిరుపతి ప్రాంతాల్లో భక్తుల రద్దీ, వాహన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఆరోగ్యం, పారిశుద్ధ్యం, అన్నప్రసాదం, ఘాట్‌రోడ్ల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించినట్లు వివరించారు. ముఖ్యంగా గరుడసేవకు అధిక ప్రాధాన్యతనిస్తూ, తిరుమలతో పాటు తిరుపతిలోనూ భక్తుల రాద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. గత బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ రోజున సుమారు 20 లక్షల ఫుడ్ పోర్షన్లు, వివిధ రకాల పానీయాలతో పాటు 15 రకాల మెనూలను భక్తులకు అందించినట్లు తెలిపారు. ఈ ఏడాది భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు వంటశాలల ఏర్పాటుతోపాటు అవసరమైన నిత్యావసర సరుకుల సేకరణ, రవాణా ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు.

అదేవిధంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విపత్తు, సంక్షోభ నిర్వహణ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. పోలీసు శాఖ తరపున అవసరమైన సిబ్బంది నియామకం, వారికి వసతి, విధుల కేటాయింపుపై ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. టీటీడీ విజిలెన్స్ విభాగం, సీవీఎస్వో ఆధ్వర్యంలో గత అనుభవాలను పరిగణలోకి తీసుకుని భద్రతా సిబ్బంది మోహరింపుపై నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు.

బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ దేశంలోని 25 రాష్ట్రాల నుంచి 27 కళాబృందాలు పాల్గొననున్నాయని, ఇందులో రెండు విదేశీ కళాబృందాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఎస్వీబీసీ, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా బ్రహ్మోత్సవాల విశేషాలను కోట్లాది మంది భక్తులకు చేరేలా విస్తృత ప్రచార ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. అన్ని శాఖలు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పరస్పరం సమన్వయం చేసుకుని ఒకే బృందంగా పనిచేయడం ద్వారా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు ఈవో తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవోలు డాక్టర్ శరత్, శ్రీ ప్రభల గోపీనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దక్షిణాది ప్రగతికి సమష్టి అడుగులు

**రాష్ట్రాల మధ్య సహకారంతోనే వికసిత్ భారత్ లక్ష్యం**

**2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దక్షిణాది రాష్ట్రాలు**

**ఏపీ పునర్విభజన చట్టంలో అపరిష్కృత అంశాలపై తక్షణ నిర్ణయం**

**31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు**

(అంకుశం, మహాబలిపురం (తమిళనాడు),ఆగస్టు 20): రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరస్పర సహకారం, సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు కలసికట్టుగా ముందుకు సాగితే భారతదేశ అభివృద్ధికి మరింత బలమైన చోదకశక్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. 2047 నాటికి దక్షిణ భారత్ 10 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక వ్యవస్థగా ఎదిగే సామర్థ్యం ఉందన్నారు. తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. 24 అంశాలతో కూడిన ఎజెండాపై సమావేశంలో చర్చించారు. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం సాధించటమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ రైలు కారిడార్‌ను అభివృద్ధి చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. అమరావతి--బెంగళూరు--చెన్నై నగరాలను అనుసంధానించే ఈ మార్గం మూడు రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతం ఇస్తుందని వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టుల ఏర్పాటు, దక్షిణ గ్రిడ్‌ను జాతీయ విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానం చేయడం, యూనివర్సిటీలు, ఇతర స్కిల్లింగ్ సంస్థలతో కలిసి సంయుక్త నైపుణ్యాభివద్ధి వ్యవస్థను ఏర్పాటు



చేయాలని సూచించారు. ప్రకతి విపత్తుల సమయంలో ఏ రాష్ట్రం ఒంటరిగా ఉండకుండా పరస్పర సహాయానికి ప్రత్యేక విపత్తు నిర్వహణ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించారు. దక్షిణాది ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఉత్తర భారతదేశంలోని ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థ యాత్ర సర్క్యూట్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం, మైసూరు వంటి ప్రాంతాలను వారణాసి, అయోధ్య, చార్ ధామ్ ప్రాంతాలతో అనుసంధానించడం ద్వారా దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రోత్సాహం కల్పించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిపాదన చేశారు. దేశ స్థూల ఉత్పత్తిలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా ప్రస్తుతం 31 శాతంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ 30--35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్లు తమిళనాడు 2.6, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా లక్ష్యాలు నిర్దేశించుకున్నాయని సమష్టిగా దక్షిణ భారత్ లోని రాష్ట్రాలన్నీ 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలను చంద్రబాబు సమావేశం దష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు గడిచినా షెడ్యూల్ 9, 10లోని సంస్థల విభజన పూర్తికాలేదని పేర్కొన్నారు. ఆస్తులు, అప్పులు, సంస్థల విషయంలో సమ న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 66 కింద ఉన్న అంశాలపై కేంద్ర నిర్ణయం కోసం గడచిన 9 ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని అన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 56లోని సమస్యలు, వనరుల లోటు, ఆర్థిక భారానికి సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. ఏపీ అభివద్ధిలో కేంద్రం అందిస్తున్న సహకారానికి చంద్రబాబు కతజ్ఞతలు తెలిపారు. హామీ ఇచ్చిన 11 జాతీయ సంస్థల్లో 10 ఇప్పటికే ఏర్పాటు కావడం సంతోషదాయకమని అన్నారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి నిర్మాణంలో కేంద్ర సహకారం కీలకమన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నీటి వనరులు, పచ్చదనం, జీవన ప్రమాణాలు, కనెక్టివిటీ, ఆర్థిక అవకాశాలను దష్టిలో ఉంచుకుని నూతన రాజధాని నిర్మాణం చేస్తున్నామని సీఎం వివరించారు. చట్టంలోని షెడ్యూల్--13 కింద ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు. విశాఖ--చెన్నై పారిశ్రామిక కారిడార్, మూడు విమానాశ్రయాల అభివద్ధి, కొత్త రాజధానికి రైలు అనుసంధానం వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. దుగరాజపట్నం పోర్టు, బీపీసీఎల్ రిఫైనరీ, విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు, కడపలోని జిందాల్ స్టీల్ కు రైలు అనుసంధానంపై అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేరళ సీఎం వి.డి. సతీషన్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాష్ నాథన్, అండమాన్ నికోబార్ లెఫ్టినెంట్ గవర్నర్ అడ్మిరల్ డి.కె.జోషి సహా ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పట్టణ కోటపై ఎవరి జెండా?

2024లో కూటమికి వచ్చిన విజయాన్ని పట్టణ ఓటరు మరోసారి ధృవీకరిస్తాడా? లేదా అనే చర్చ సాగుతోంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తే కూటమికి అధికార బలం, ఎమ్మెల్యేలు--మంత్రుల నెట్‌వర్క్, 2024 ఎన్నికల ప్రభావం, టీడీపీ--జనసేన--బీజేపీ కలయిక కలిసొచ్చే అంశాలు. అయితే మున్సిపల్ ఎన్నికలను అసెంబ్లీ ఎన్నికలతో పోల్చడం సరికాదు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి అంశాలు ప్రధానంగా ఉంటే.. మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక సమస్యలు, అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్, వార్డు సమీకరణాలు చాలా కీలకంగా మారతాయి.

**ఏమడుగుతారు..**

పట్టణ ఓటరు ఈసారి తన ఇంటి ముందు రోడ్డు ఎలా ఉంది? డ్రైనేజీ సమస్య పరిష్కారమైందా? తాగునీరు వస్తుందా? చెత్త సక్రమంగా తొలగిస్తున్నారా? వీధి దీపాలు వెలుగుతున్నాయా? తన కౌన్సిలర్ ప్రజలకు అందుబాటులో ఉన్నారా? అనే అంశాలను ముందుగా చూసే అవకాశం ఉంది. అందుకే రాష్ట్రంలో ఎవరి ప్రభుత్వం అనే కంటే మా వార్డులో ఎవరు పనిచేస్తారనే ప్రశ్న స్థానిక ఎన్నికల్లో కీలకంగా మారవచ్చు.

**సీట్ల పరీక్ష..**

కూటమికి మరో ముఖ్యమైన పరీక్ష సీట్ల సర్దుబాటు. టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఓట్ల బదిలీ కూటమికి భారీ ప్రయోజనం కలిగించవచ్చు. కానీ ఒకే వార్డులో టికెట్ కోసం మూడు పార్టీల నాయకులు పోటీ పడితే అసంతృప్తి పెరిగే అవకాశం ఉంది. టికెట్ రాని నాయకులు రెబల్స్‌గా బరిలోకి దిగితే కూటమి ఓట్లు చీలే ప్రమాదం ఉంటుంది. అందుకే కూటమి వ్యూహంలో అభ్యర్థుల ఎంపిక అత్యంత కీలకం కానుంది. ప్రతి వార్డులో ఎవరు బలమైన నాయకుడు? ఎవరికీ వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉంది? ఎవరు ప్రజలకు అందుబాటులో ఉంటారు? ఎవరి సామాజిక సమీకరణాలు అనుకూలంగా ఉన్నాయి? అన్న అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది.

**తెలుగుదేశం..**

టీడీపీ ప్రధానంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రచార అస్త్రంగా మార్చుకునే అవకాశం ఉంది. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, పట్టణ మౌలిక సదుపాయాలను ప్రజల ముందుకు తీసుకెళ్లవచ్చు. స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరు కూడా పరోక్షంగా ఈ ఎన్నికల్లో పరీక్షకు గురయ్యే అవకాశం ఉంది.

పవన్ కల్యాణ్ పార్టీకి కూడా ఈ ఎన్నికలు కీలకమే. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి విజయానికి పవన్ కల్యాణ్ నాయకత్వం, జనసేన బలం ముఖ్యమైన పాత్ర పోషించాయి. ఇప్పుడు ఆ ప్రభావాన్ని వార్డు స్థాయిలో ఓట్లుగా మార్చుకోవడం జనసేనకు పరీక్ష. ముఖ్యంగా యువత, పట్టణ ఓటర్లలో పార్టీకి ఉన్న మద్దతును స్థానిక అభ్యర్థుల విజయంగా మార్చుకోవాల్సి ఉంటుంది.

**కమలం మదిలో...**

బీజేపీకి కూడా పట్టణ ఎన్నికలు మరో సవాల్ విసరనున్నాయి. పట్టణ మధ్యతరగతి, వ్యాపార వర్గాలు, యువతలో ఉన్న మద్దతును కూటమి అభ్యర్థులకు మళ్లించడం ద్వారా తన పాత్రను పెంచుకోవచ్చు.

**జగన్ పార్టీకి...**

వైసీపీకి ఈ ఎన్నికలు పునరాగమనానికి తొలి పరీక్ష కానున్నాయి. 2021లో పట్టణాల్లో భారీ విజయాన్ని సాధించిన పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉంది. గతంలో గెలిచిన వార్డుల్లో తన పాత క్యాడర్‌ను తిరిగి యాక్టివ్ చేయడం, బలమైన స్థానిక నాయకులను ముందుకు తీసుకురావడం, కూటమి ప్రభుత్వంపై స్థానిక సమస్యల ఆధారంగా వ్యతిరేకతను పెంచడం వైసీపీ వ్యూహంగా ఉండొచ్చు.

**కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌కు మున్సిపల్ పోరు కీలకమే..**

ఏపీ మున్సిపల్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ కూడా తమ ఉనికిని చాటుకునేందుకు సిద్ధమవుతున్నాయి. వైసీపీ--కూటమి ప్రధాన పోటీగా మారినా.. కొన్ని పట్టణాల్లో వామపక్షాలు బలమైన అభ్యర్థులను బరిలోకి దించే అవకాశం ఉంది. స్థానిక సమస్యలు, కార్మికులు, పేదలు, మధ్యతరగతి అంశాలను ప్రచార అస్త్రాలుగా మలచుకోవాలని చూస్తున్నాయి. వామపక్షాలకు కొన్ని ప్రాంతాల్లో ఉన్న స్థానిక క్యాడర్ కీలకంగా మారనుంది.

**హస్తం గుర్తుపార్టీ..**

కాంగ్రెస్ కూడా పాత ఓటు బ్యాంకును తిరిగి కూడగట్టుకునేందుకు మున్సిపల్ ఎన్నికలను అవకాశంగా భావిస్తోంది. పట్టణాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటును తమవైపు తిప్పుకోవడంపై ఆ పార్టీ దృష్టి పెట్టనుంది.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి

సమాచార శాఖ ఆర్ జె డి ఎం వి ఎస్ ప్రసాద్



**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 20:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రచారం కల్పించి వాటిని ప్రజలకు వచ్చేరోగా తీసుకెళ్లాలని సమాచార పౌర సంబంధాల శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎం వి ఎస్ ప్రసాద్ సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన గురువారం సాయంత్రం స్థానిక రైతు బజార్ వద్ద ఉన్న జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్ఓ బాల కొండయ్య తో కలిసి సమీక్షసమావేశంనిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో సమాచార శాఖ ఎంతో కీలకమైందని ప్రతి ఉద్యోగి బాధ్యత యుతంగా అప్పగించిన పనులను సమర్థవంతంగా పూర్తి చేసి శాఖకు మంచి పేరు తెచ్చే విధంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఐ పి ఆర్ ఓ బాలకొండయ్య, డి పి ఆర్ ఓ ప్రభాకర్, పి ఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి, ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్ చాంద్ బాషా, టైపిస్టులు సుహాసిని దామోదర్ రెడ్డి , టెక్నీషియన్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాది ప్రగతికి సమష్టి అడుగులు

-మొదటిపేజీ తరువాయి

ఐదు రాష్ట్రాల వాటా ప్రస్తుతం 31 శాతంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ 30--35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్లు తమిళనాడు 2.6, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా లక్ష్యాలు నిర్దేశించుకున్నాయని సమష్టిగా దక్షిణ భారత్ లోని రాష్ట్రాలన్నీ 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలను చంద్రబాబు సమావేశం దష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు గడిచినా షెడ్యూల్ 9, 10లోని సంస్థల విభజన పూర్తికాలేదని పేర్కొన్నారు. ఆస్తులు, అప్పులు, సంస్థల విషయంలో సమ న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 66 కింద ఉన్న అంశాలపై కేంద్ర నిర్ణయం కోసం గడచిన 9 ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని అన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 56లోని సమస్యలు, వనరుల లోటు, ఆర్థిక భారానికి సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. ఏపీ అభివద్ధిలో కేంద్రం అందిస్తున్న సహకారానికి చంద్రబాబు కతజ్ఞతలు తెలిపారు. హామీ ఇచ్చిన 11 జాతీయ సంస్థల్లో 10 ఇప్పటికే ఏర్పాటు కావడం సంతోషదాయకమని అన్నారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి నిర్మాణంలో కేంద్ర సహకారం కీలకమన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నీటి వనరులు, పచ్చదనం, జీవన ప్రమాణాలు, కనెక్టివిటీ, ఆర్థిక అవకాశాలను దష్టిలో ఉంచుకుని నూతన రాజధాని నిర్మాణం చేస్తున్నామని సీఎం వివరించారు. చట్టంలోని షెడ్యూల్--13 కింద ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు. విశాఖ--చెన్నై పారిశ్రామిక కారిడార్, మూడు విమానాశ్రయాల అభివద్ధి, కొత్త రాజధానికి రైలు అనుసంధానం వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. దుగరాజపట్నం పోర్టు, బీపీసీఎల్ రిఫైనరీ, విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు, కడపలోని జిందాల్ స్టీల్ కు రైలు అనుసంధానంపై అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేరళ సీఎం వి.డి. సతీషన్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాష్ నాథన్, అండమాన్ నికోబార్ లెఫ్టినెంట్ గవర్నర్ అడ్మిరల్ డి.కె.జోషి సహా ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## లోకేష్ రాజీనామా చేయాల్సిందే!

-మొదటిపేజీ తరువాయి

ఈ అంశాలపై ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. జగన్ మోహన్ రెడ్డి ఏమన్నారంటే.. ఈరోజు ప్రధానంగా డీఎస్సీ అంశంపై మాట్లాడుతున్నాను. ఈ అంశంపై ఇటీవల అసెంబ్లీలో సుదీర్ఘమైన అబద్ధాలతో కూడిన ప్రసంగాలు చేశారు. వాటికి సమగ్రంగా సాక్ష్యాలు, ఆధారాలతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.' "పరీక్ష ప్రశ్నల తయారీకి ఒక వ్యక్తినే పెట్టారు. పరీక్ష నిర్వహణ కార్యక్రమాన్ని కూడా అదే వ్యక్తికి అప్పగించారు. ఏపీ డీఎస్సీ నియామకాల చరిత్రలో, ఏపీ పీఎస్సీ నియామకాల చరిత్రలో ఈ రెండు బాధ్యతలను ఒకే వ్యక్తికి అప్పగించిన సందర్భం ఇంతవరకు లేదు. ఇలా చేయడం లీకేజీకి స్వయంగా ద్వారాలు తెరిచినట్టే." "డిజిటల్ మూల్యాంకనాన్ని హైకోర్టు ఆదేశాల మేరకు పక్కన పెట్టారు. మాన్యువల్ మూల్యాంకనం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే ఇంటర్వ్యూలు నిర్వహించి రిక్రూట్‌మెంట్ పూర్తి చేశారు. 165 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. నాలుగేళ్లుగా వాళ్లు ఉద్యోగాలు చేస్తున్నారు. ఇప్పుడు నాలుగేళ్ల తర్వాత మళ్లీ వాళ్లపై విషప్రచారం చేస్తున్నారు." "టీవీ ఫుటేజీలు ఉన్నాయి. కేంద్ర ఫోరెన్సిక్ ప్రయోగశాల నివేదికలు ఉన్నాయి. సిట్ నివేదిక ఉంది. ఎగ్జామినర్లను విచారించారు. వారితో చేతిరాత పరీక్షలు కూడా నిర్వహించారు. ఓఎంఆర్ మూల్యాంకన స్లిప్పుల్లో మార్పులు, చేర్పులు లేవు. జవాబు పత్రాల్లో కూడా మార్పులు జరగలేదు. అలాంటప్పుడు డీఎస్సీపై ఇంకా ఈ ప్రచారం ఎందుకు?" "మరింత దిగజారి 2018లో ఏపీపీఎస్సీ గ్రూప్--1 భర్తీపై తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. 163 మంది ఉన్నత ఉద్యోగుల జీవితాలను అతలాకుతలం చేయాలని చంద్రబాబు నాయుడు టార్గెట్‌గా పెట్టుకుని వ్యవహరిస్తున్నారు. దీనికి సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందు పెట్టాల్సిన అవసరం ఉంది." "2019 ఎన్నికలకు కేవలం 76 రోజుల ముందు గ్రూప్--1 నోటిఫికేషన్ ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వం. ఆ నోటిఫికేషన్ మేము ఇచ్చింది కాదు. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ అది." "2019 మే 26న గ్రూప్--1 ప్రిలిమ్స్ పరీక్ష పూర్తయింది. మే 30న మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అంటే మా ప్రభుత్వం రాకముందే ప్రిలిమ్స్ నిర్వహించారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రిలిమ్స్ ఫలితాలను ప్రకటించాం. 2020 డిసెంబర్ 14 నుంచి 20 మధ్య మెయిన్స్ పరీక్ష నిర్వహించాం. ప్రిలిమ్స్‌లో పాస్ అయిన వారికి మెయిన్స్ నిర్వహించడమే మా ప్రభుత్వం చేసింది." "ఫైనల్ ఫలితాల వెల్లడిలో ఏ తప్పూ జరగలేదని చంద్రబాబు ప్రభుత్వమే హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. 2025 నవంబర్ 14న ఆయన ప్రభుత్వంలోని అధికారులు కోర్టుకు అఫిడవిట్ ఇచ్చారు. మరి ఇప్పుడు అదే ప్రభుత్వం మరో రకమైన ప్రచారం ఎందుకు చేస్తోంది?" "2025 ఏప్రిల్‌లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తూనే ఒక సిట్ వేశారు. కోర్టులో కేసు జరుగుతుండగానే, చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఫిడవిట్లు పడటం మొదలయ్యాయి. ఆ తర్వాత 2026 ఫిబ్రవరి 14న మరో సిట్ వేశారు. మొదటి సిట్‌పై నమ్మకం లేక రెండో సిట్ ఎందుకు? సిట్‌లో ఉండేది ఎవరు? చంద్రబాబు నాయుడు కింద పనిచేసేవారు కాదా?" "హ్యాయ్‌లాండ్‌లో ఏదో జరిగిపోయిందని పదేపదే ప్రచారం చేస్తున్నారు. కానీ హైలాండ్‌లో జరిగిన ప్రక్రియకు ఫైనల్ మూల్యాంకనం, ఎంపిక ప్రక్రియకు ఎలాంటి సంబంధం లేదని అధికారిక పత్రాలు చాలా స్పష్టంగా చెబుతున్నాయి. చంద్రబాబు ప్రభుత్వమే 2025 నవంబర్ 11న హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌ను కూడా చూడాలి." "అరెస్ట్ చేసినట్టుగా, జైలులో పెట్టినట్టుగా, మెజిస్ట్రేట్ ముందు పెట్టినట్టుగా, జడ్జి శిక్ష వేసినట్టుగా అసెంబ్లీలో మాట్లాడుతున్నారు. కానీ వాస్తవం ఏమిటి? తేదీ చూపించండి.

# సాగునీరు కోసం రోడ్డెక్కిన రైతన్నలు





**తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన రైతన్నలు**

**అధికారులు స్పందించకపోవడంతో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో**

**అధికారులతో మాట్లాడి ఆందోళనను విరమింప చేసిన ఎస్ఐ జనార్దన్ నాయుడు**

అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 20 : సాగునీరు సరఫరా చేయాలని రైతులు రోడ్డు ఎక్కి ఆందోళన చేపట్టారు. గురువారం ఉరవకొండ మండల కేంద్రంలోని హంద్రీనీవా కెనాల్ బ్రిడ్జి వద్దకు నిబగల్లు, వ్యాసాపురం, రేణుమాకులపల్లి తదితర గ్రామాల రైతులు వందలాదిమంది చేరుకుని ఆందోళన చేపట్టడానికి వెళ్లారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ఆందోళన చేపట్టరాదని మీ సమస్యను సంబంధిత అధికారుల వద్ద విన్నవించుకోవాలని రైతులకు సద్దు చెప్పారు రైతుల అక్కడ నుండి తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని కార్యాలయనికి తాళాలు వేసి అక్కడే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు అప్పులు చేసి పంటలు సాగు చేసుకున్నామని ఈ సమయంలో హంద్రీనీవా కెనాల్ సబ్ కాలువలకు నీరు రాకుండా అధికారులు అడ్డుకట్టు వేయడం సమంజసం కాదన్నారు. వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోతుంటే హంద్రీనీవా కెనాల్ కు నీరు రావడంతో రైతుల కళ్ళల్లో అసలు చిగురించాయి. సబ్ కాలువలకు సాగునీరు వస్తాయనుకున్న సమయంలో అధికారులు అడ్డుకట్ట వేసి రైతుల కళ్ళల్లో కారం కొట్టినట్లుగా ఉందన్నారు. రైతులందరూ ఏమి చేయాలో దిగిపోచట అధికారుల తీరుపై మండిపడ్డారు. దాదాపు గంటపాటు తాసిల్దార్ కార్యాలయం ఆందోళన చేపట్టిన అధికారులు రైతులు వద్దకు రాకపోవడంతో విసుకు చెందిన రైతులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. రైతుల బాధలు పట్టించుకునే నాథుడే లేడని ఆగ్రహం వ్యక్తం చేశారు మా సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియదంటూ అధికారుల యొక్క నిర్లక్ష్యంపై దియపడ్డారు. రాస్తారోకో చేపట్టిన రైతులు వద్దకు ఎస్సై జనార్దన్ నాయుడు చేరుకుని సంబంధిత జేఈ తాసిల్దార్ తో ఫోన్లో మాట్లాడి రైతుల సమస్యను వివరించి రైలుతులతో మాట్లాడేలా చేశారు. ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉండడంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని కేవలం భవిష్యత్తు అవసరాలకు తాగునీటి కోసం స్టోర్ చేసే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ప్రభుత్వం ఆదేశాలు మేరకు హంద్రీనీవాసం కాలువలకు అడ్డుకట్ట వేసినట్టు తెలిపారు. రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని రైతులతో ఫోన్లో సంభాషించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆందోళన విరమించారు.

## కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడిగా మత్తు పదార్థాలు, బానిసైన యువత-మాజీ ఎమ్మెల్యే సత్తి




తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:
అనపర్తి నియోజకవర్గంలో అసలు గంజాయి సంస్కృతి ఎప్పుడు మొదలైందో ప్రతి ఒక్కరికీ తెలుసని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ.. 2014 నుండి 2019 మధ్య కాలంలో విచ్చలవిడిగా గంజాయి సంస్కృతి మొదలైందని ఆరోపించారు. అంతేకాక 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి బాహాటంగా లభ్యమౌతుందని, మరోపక్క వీధి వీధికి బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం సరఫరా చేస్తూ యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, కుమారుడు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అనుచరుల ద్వారా యువతకు గంజాయి అలవాటు చేసి మత్తులో ముంచి వైసిపి శ్రేణుల ఇళ్ళ పై దాడులు చేయిస్తున్నారని సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఇటువంటివి ప్రోత్సాహించ లేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో సాక్షాత్తు పోలీసులే గంజాయి, మద్యంతో దొరికిన సంఘటనలు చూశామని ఎద్దేవా చేశారు. గంజాయి అరికట్టేందుకు ప్రభుత్వం ఎటువంటి కఠిన చర్యలు చేపట్టినా వైసిపి తరఫున పూర్తి సహకారం అందించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి వెల్లడించారు.

## బీసీలను మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వం



**పోరుమామిళ్ల, ఆగస్ట్ 20 (అంకుశం పత్రిక):** బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించామని కూటమి ప్రభుత్వం మోసపూరిత మాటలు చెబుతోందని, మభ్యపెడుతోందని బద్వేల్ నియోజకవర్గం వాల్మీకి సంఘం అధ్యక్షుడు మానం ఆంజనేయులు గురువారం విలేకరుల సమావేశంలో చెప్పడం జరిగింది. 2019లోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ఇచ్చారని అన్నారు. అనంతరం టిడిపి నేత ప్రతాప్ రెడ్డి తో కోర్టులో కేసు వేయించారని ఆరోపించారు. బీసీలకు న్యాయం చేసింది జగన్ అయితే తానే బీసీలను ఉద్ధరించినట్లు చంద్రబాబు నాయుడు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీసీల పట్ల కూటమి ప్రభుత్వం కపట ప్రేమ ప్రదర్శిస్తోందని, అవకాశవాద రాజకీయం చేస్తోందని అన్నారు. అసెంబ్లీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ తీసుకువస్తూ బిల్లు తెచ్చారని, వాస్తవానికి బీసీలు 44% రిజర్వేషన్ కోరుకున్నారని అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్ తెచ్చినందుకు ధన్యవాదాలు అన్నారు. బీసీల 34 శాతం రిజర్వేషన్ తో పాటు ఎస్సీ, ఎస్టీలు ఇతరులతో కలిపి 50 శాతం దాటే అవకాశం ఉంది కదా అన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదు అన్నది రాజ్యాంగ నియమం కదా అన్నారు. రాజ్యాంగంలో బిల్లు పాస్ చేసి ఇచ్చినట్లయితే రాష్ట్రంలోని బీసీలంతా చాలా సంతోషించేవారం అన్నారు. ఇలాంటి జీవో నిలబడుతుందా.! వీగి పోతుందా.!! అని బీసీ వర్గాల్లో అనేక సందేహాలు ఉన్నాయన్నారు ఆంజనేయులు. ఈ కార్యక్రమంలో మీనుగ కాశయ్య, కాయల రామయ్య, మన్నెం రామకృష్ణ, నల్లబోతుల వెంకటేశ్వర్లు, మీనుగ పెరుమాలయ్య పాల్గొన్నారు.

## కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఏఐ -వన్ డే వర్క్ుషాప్ "



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 20** ధర్మవరం పట్టణంలోని స్థానిక కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన " ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ( ఏఐ) -వన్ డే వర్క్షాప్ " నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కే.జగదీష్ (డైరెక్టర్ ఆఫ్ సవ్యసాయ ప్రైవేటు లిమిటెడ్ బెంగళూరు) మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో మానవ జీవితంలో టెక్నాలజీ ఒక భాగంగా అయిందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా వివిధ రంగాలలో పనితీరును రాబోయే తరాలలో కొత్త పోకడలను గురించి క్లిష్టమైన వాటిని సరణంగా పరిష్కరించుకోవడానికి ఏఐ ఒక కొత్త మార్గదర్శకం అని విద్యార్థులకు తెలియజేస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ పై అవగాహన కల్పించారు.. ట్రైనర్ గా కే. రాజేష్ వ్యవహరించారు.. వర్క్ షాప్ నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ కె. జగదీష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. ఆదినారాయణ. ఏ. సౌజన్య లక్ష్మి, యస్. పావని, డా. హెచ్. శివ శంకర్, డా. హరి ప్రసాద్, బి. ఆనంద్ బి. జోష్నా, జి. ధనుంజయ,, ఎస్ ఒబులపతి, ...తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాకెట్లలో ప్రపంచ దోమల దినోత్సవం దోమలను తరిమి కొట్టి,వ్యాధులను నివారిద్దాం



**అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 20 :** దోమలను తరిమికొట్టి వ్యాధులను నివారిద్దామని వైద్య సిబ్బంది సూచించారు. గురువారం ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రాకెట్ల గ్రామంలో ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించారు. సిహెచ్ఓ నాగరంగయ్య, డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ఎండి. షఫీ, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండ రామి రెడ్డి పాల్గొని గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ కాటు వలన డెంగీ, మలేరియా, ఫైలరియా, చీకున్ గున్యా లాంటి ప్రమాదకర జ్వరాలు వ్యాప్తి చెందుతాయని అన్నారు. దోమలు ఇండ్లు, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిలో గుడ్లు పెట్టి అభివృద్ధి చెందుతాయని కావున ఇంటిలో ఇంటి పరిసరాలలో అనవసర నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే తప్పకుండా పాటించాలని, దోమలు పుట్టకుండా - కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పగలు కుట్టే దోమ వలన డెంగు జ్వరం వస్తుందని కావున దోమలు కుట్టకుండా పగటి పూట కూడా జాగ్రత్తలు తీసుకోవాలనిన్నారు . దోమలు కుట్టకుండా సాయంత్రం వేపాకు పొగ వేయడం, దోమతెరలు వాడడం, మస్కిటో రేపలెంటలు ఆల్ అవుట్ లాంటి వాటితో పాటు ఫ్యాన్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శేఖర్, హెల్త్ అసిస్టెంట్ లు నిమ్మల వెంకటేష్, రమేష్, ఏఎన్ఎం ఆశా జ్యోతి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి కర్మచారి హక్కుల పై కర్ణాటక మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శించిన మున్సిపల్ వర్కర్ సాకే వెంకట నరసయ్య....




**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 20** కర్ణాటక రాష్ట్ర సఫాయి కర్మచారి అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయాన్ని ఎస్. వెంకట నరసయ్య సందర్శించారు. ఈ సందర్భంగా కర్ణాటకలో మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలు, వారి హక్కులు, ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా చేయడం, వారి హక్కులను పరిరక్షించడం వంటి అంశాల్లో సఫాయి కర్మచారి వ్యవస్థ అందిస్తున్న సహకారం గురించి తెలుసుకున్నట్లు నరసయ్య తెలిపారు. కార్మికులకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పారిశుద్ధ కార్మికుల సమస్యలు, ఉద్యోగ భద్రత, కార్మిక చట్టాల అమలుపై మరింత అవగాహన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎవరి సహకారం లేకుండా స్వయంగా విషయాలను తెలుసుకునే దిశగా తన తొలి ప్రయత్నంగా ఈ సందర్శనను చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కార్మిక చట్టాలు, పారిశుద్ధ కార్మికుల హక్కులపై మరింత విస్తృతంగా అధ్యయనం చేసి, తాను తెలుసుకున్న విషయాలను ఇతర కార్మికులకు కూడా అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని ఎస్. వెంకట నరసయ్య పేర్కొన్నారు.

## ఈనెల 22, 23 29, 30 తేదీలలో స్పెషల్ క్యాంపైన్ డేస్..

**ఎస్ఐఆర్ లో భాగంగా క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల కోసం స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహణ.. అందరూ ఉపయోగించుకోవాలి..**

**: జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..**



**అంకుశం న్యూస్‌అనంతపురం, ఆగస్టు 20 :** ఎస్ఐఆర్ లో భాగంగా క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల కోసం ఆగస్టు 22, 23 మరియు 29, 30 తేదీలలో (శనివారాలు మరియు ఆదివారాలు) ప్రత్యేక ప్రచార దినాలు(స్పెషల్ క్యాంపైన్ డేస్)గా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తెలిపారు.

- ఈ ప్రత్యేక ప్రచార రోజులలో, ప్రతి పోలింగ్ స్టేషన్ యొక్క బూత్ లెవెల్ ఆఫీసర్, రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ లెవెల్ ఏజెంట్‌లతో కలిసి ఆయా పోలింగ్ స్టేషన్లలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. పోలింగ్ కేంద్రంలో జాబితాలను పరిశీలించడానికి, దరఖాస్తులను స్వీకరించడానికి, దరఖాస్తుదారులకు మార్గనిర్దేశం చేయడానికి మరియు వారి సందేహాలను నివృత్తి చేయడానికి, ముసాయిదా ఓటర్ల జాబితాలు పరిశీలించడానికి / ASD (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్, డబుల్) జాబితాలకు సంబంధించి జాబితాలు దీూలకు అందుబాటులో ఉంచాలన్నారు. కొత్తవారు ఓటరుగా నమోదు కోసం ఫామ్-6 అప్లయి చేయాలి. మార్పులు, చేర్పులకు సంబంధించి ఫామ్-8 దరఖాస్తులు చేయవచ్చును. స్పెషల్ క్యాంపైన్ డేస్ పై విస్తృత ప్రచారం కల్పించాలని, దీనిని అందరూ ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## గౌడనహాళ్ళి గ్రామ పంచాయితీ నూతన ఇంచార్జ్ కానిస్టేబుల్ జమ్మానిపల్లి గ్రామం లో పర్యటించి శాంతి భద్రతల పై అవగాన



**అంకుశం న్యూస్ మడకశిర ఆగస్టు 20** మడకశిర మండలం గౌడనహాళ్ళి పంచాయతీ పరిధిలో ని జమ్మాని పల్లి తురకవాండ్ల పల్లి గౌడనహాళ్ళి గ్రామాల కు సంబంధించిన నూతన ఇంచార్జ్ కానిస్టేబుల్ చిన్నకేశవులు సహచర పోలీసు సిబ్బంది రమేష్ నాయక్ జమ్మానిపల్లి గ్రామం లో పర్యటించి గ్రామస్తులని కలిసి నూతన ఇంచార్జ్ గా వచ్చానని గ్రామస్తులతో సుపరిచయం చేసుకుని శాంతి భద్రత ల పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు బూత్ ఇంచార్జ్ శివప్ప గ్రామస్తులు నాగప్ప అంజినప్ప శంకర్ రెడ్డి మారుతీ పెదయ్య రామాంజప్ప తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటా తెలుగుదేశం ప్రచారం



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 20** విజన్ వున్న నాయకులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అంటూ ధర్మవరం మండలం గొట్లూరు లో గురువారం ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం ప్రచారం చేశారు. టీడీపీ నాయకులు ప్రభుత్వ స్టోర్ డీలర్ యూ. నారాయణ స్వామి గొట్లూరు శ్రీ నివాసులు ఆధ్వర్యంలో టీడీపీ బృందం ఇంటింటా టీడీపీ కరపత్రాలతో సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.

# ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడండి

ప్రతి మండలానికి రూ.కోటి ఇవ్వాలని విజ్ఞప్తి
సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు
అసెంబ్లీలో పరిటాల సునీత



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 20** ఎల్-నినో ప్రభావంతో అనంతపురం జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వాణి వినిపించారు. జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ అనంతపురం జిల్లాపై ఎల్-నినో ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో అయితే వెయ్యి అడుగులు బోరు వేసినా నీరు దొరకని పరిస్థితి ఉందన్నారు. ఇందులో అనంతపురం రూరల్ మండల పరిధిలో 70వేల ఓటర్లు ఉన్నారని.. అనేక కాలనీల్లో తాగునీటి సమస్య ఉందన్నారు. ఇప్పటికే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని.. అయితే ఆ నీరు సరిపోవడం లేదన్నారు. అదనంగా మరిన్ని ట్యాంకర్లు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా చాలా గ్రామాల్లో కూడా ఇలాంటి సమస్య ఉందన్నారు. అందుకే కేవలం తాగునీటికే ప్రతి మండలానికి కోటి రూపాయలు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ప్రజలకే కాకుండా.. పశువులకు కూడా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో గొర్రెలు, మేకలు ఎక్కువగా ఉన్నాయని.. వీటి దాహార్తి తీర్చాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే హంద్రీనీవా ద్వారా నియోజకవర్గంలోని చెరువులకు కనీసం 30శాతం అయినా నీరు ఇవ్వాలని కోరారు. అప్పుడే భూగర్భ జలాలు కొంత వరకు ఉంటాయని.. పశువులకు నీరు అందుతుందన్నారు. మరోవైపు నియోజకవర్గంలో రైతు భరోసా కేంద్రాలు, స్వర్ణ గ్రామ సచివాలయాల భవనాలు చాలా వరకు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని కోరారు..


**సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చాయి**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ అన్నవి కేవలం 6 సంక్షేమ పథకాలు మాత్రమే కాదని.. అవి సామాన్య ప్రజల జీవితాలను మార్చేవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అసెంబ్లీలో చివరి రోజు జరిగిన లఘు చర్చలో ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. తల్లికి వందనం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 42 లక్షల మంది తల్లులకు 10 వేల కోట్ల రూపాయలను 67 లక్షల మంది విద్యార్థులకు అందించారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 40వేల మందికి 52కోట్ల రూపాయలు అందించారన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ ఇస్తామని గతంలో జగన్ రెడ్డి మోసం చేశారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద పంటల సాగు చేసే సమయంలో రైతులకు 20 వేలు చొప్పున ఈ ఏడాది 47లక్షల మందికి సుమారు 9 వేల కోట్లు జమ చేశారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 51 వేల మందికి 136 కోట్ల రూపాయలు సాయం అందిందన్నారు. దీపం పథకం ద్వారా 4 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారని.. సుమారు 2 వేల 7వందల కోట్లు ఖర్చు చేశారన్నారు. యువగళం నిధి ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆలోచన ప్రకారం ముందుకెళ్తున్నారన్నారు. సుమారు 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 24 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 6లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించారన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా రెండేళ్లలో 65 లక్షల 50వేల మందికి 63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారన్నారు. ప్రతి నెల మొదటి తేదీనే ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందిస్తుంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు. అయితే కొత్త పింఛన్లు కావాలని చాలా మంది నుంచి విజ్ఞప్తి ఉందని.. వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 87 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారన్నారు. ఈ పథకం ఉద్దేశ్యం బాగున్నప్పటికీ.. ఒక్కో బస్సులో 60 నుంచి 80 మంది వరకు ప్రయాణిస్తున్నారని.. చాలా మంది డ్రైవర్లు, కండక్టర్లు బస్సులు స్టాపింగులలో నిలపడం లేదన్నారు. సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకే పెరిగిన ప్రయాణాల దృష్ట్యా కొత్త బస్సులు వెంటనే ఇవ్వాలని.. అలాగే సిబ్బందిని కూడా పెంచాలని ఎమ్మెల్యే సునీత కోరారు...

# ఎస్ఐఆర్ విచారణలు వేగవంతం చేస్తాం.

## వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..






**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 20 :** అమరావతి, వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) - 2026పై జిల్లా కలెక్టర్లు ఐ జిల్లా ఎన్నికల అధికారులతో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వివేక్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్గొన్నారు. - ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా.. నోటీసుల జనరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని పేర్కొన్నారు. నోటీసుల డెలివరీలో ప్రస్తుతం 23 శాతం పెండింగ్ ఉందని, త్వరలోనే డెలివరీ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఇప్పటివరకు 26 శాతం విచారణలు పూర్తయ్యాయని, మిగిలిన 74 శాతం పెండింగ్ విచారణల కోసం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఫారం-6 మరియు ఫారం-8కి సంబంధించి 10,000 కంటే ఎక్కువ దరఖాస్తులు ఉన్నాయని, వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బుక్ ఎ కాల్ సంబంధించి 38 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా త్వరలోనే పరిష్కారం చేస్తామన్నారు. చీ+ఉ్రా లో 8 కంప్లైంట్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు.

# తలసీమియా రోగుల రవాణా, రక్తదాన శిబిరాలు

## నిర్వహణకు రూ.20 లక్షల విలువైన వాహనం అందజేత




**అంకుశం న్యూస్అనంతపురం: ఆగస్టు 20** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తలసీమియా వ్యాధిగ్రస్తుల రవాణా సౌకర్యంతో పాటు రక్తదాన శిబిరాల నిర్వహణకు ఉపయోగపడే రూ.20 లక్షల విలువైన టెంపో ప్రయాణ వాహనాన్ని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దాత శంకర్ నారాయణ ప్లాంజరీ బహూకరించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ వాహనాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేశారు. ఈ వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి ఏ. మలోలా, జేఎన్టీయూ అనంతపురం ఉపకులపతి ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు, వాహన దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గజ్జల లక్ష్మణ ప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ గీతా బాల, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు బిసాతి భరత్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు,ఉప కమిటీ సభ్యులు, వాలంటీర్లు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహన దాత శంకర్ నారాయణ ప్లాంజరీ మాట్లాడుతూ, డాక్టర్ గీతా బాల ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖలో తలసీమియా డే కేర్ సెంటర్ ప్రారంభించబడిందని, తలసీమియా వ్యాధిగ్రస్తుల అవసరాల కోసం ఒక వాహనం అవసరమని తనకు తెలియజేయడంతో వెంటనే స్పందించి వాహనానికి అవసరమైన నిధులను సమకూర్చినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసిన అనంతరం తనకు ఎంతో సంతోషం కలిగిందని, తాను అందించిన విరాళం సక్రమంగా ప్రజాసేవకు వినియోగించబడుతోందనే పూర్తి విశ్వాసం కలిగిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రెడ్ క్రాస్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.అదేవిధంగా, అనంతపురంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐ బ్యాంక్ సేవల్లో కూడా భాగస్వామి కావాలనే తన ఆకాంక్షను శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ వ్యక్తం చేశారు. తన భార్య స్వర్గీయ శ్రీమతి రాజ్యలక్ష్మి ప్లాంజరీ ఇటీవల నేత్రదానం చేశారని, వారి నేత్రాలను ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసినట్లు తెలిపారు. ఇలాంటి నేత్రదాన సదుపాయం అనంతపురంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతపురం రెడ్ క్రాస్ ఐ బ్యాంక్‌లో కార్నియాలను శాస్త్రీయంగా పరిశీలించి, అవసరమైన వారికి అందించేందుకు ఉపయోగపడే స్పెక్యులర్ మైక్రోస్కోప్ కొనుగోలుకు అవసరమైన సుమారు రూ.40 లక్షల వ్యయాన్ని తానే భరిస్తానని ఈ సందర్భంగా శంకర్ నారాయణ ప్లాంజరీ హామీ ఇచ్చారు. దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ అందించిన ఈ సహకారంపై రెడ్ క్రాస్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు రెడ్ క్రాస్ సంస్థతో పాటు సమాజం కూడా ఎంతో రుణపడి ఉంటుందని పేర్కొంది. స్పెక్యులర్ మైక్రోస్కోప్ అందుబాటులోకి వచ్చిన అనంతరం సేకరించిన కార్నియాలను శాస్త్రీయంగా పరీక్షించి, ముందుగా స్థానికంగా అవసరమైన వారికి అందించడంతో పాటు, అవసరానికి అనుగుణంగా హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, అగర్వాల్ నేత్ర హాస్పిటల్ తదితర ప్రముఖ నేత్ర వైద్య సంస్థలకు పంపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ వాహనం ద్వారా తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్త మార్పిడి కోసం అవసరమైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు, జిల్లాలో నిర్వహించే రక్తదాన శిబిరాలకు అవసరమైన సామగ్రి, సిబ్బంది మరియు ఇతర సేవలను సమర్థవంతంగా తరలించేందుకు ఉపయోగపడనుంది. దీంతో అనంతపురం జిల్లాలో తలసీమియా రోగులకు, రక్తదాన శిబిరాల నిర్వహణకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలి



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, ఆగస్టు 20:** సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కింద పనిచేస్తున్న కార్మికులకు నెలసరి వేతనాలు సక్రమంగా మంజూరు చేసి, ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశంతో పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 1997లో సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టును ప్రారంభించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాజెక్టు పరిధిలో 273 వ్యక్తిగత స్కీమ్‌లు, 19 వివిధ స్కీమ్‌లు, మరో 5 ఇతర స్కీమ్‌లు ఉన్నాయని చెప్పారు. సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు ద్వారా సుమారు 1,341 గ్రామాలకు, దాదాపు 16.40 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందుతోందని వివరించారు. ఇంతటి కీలకమైన ప్రాజెక్టు నిర్వహణలో పనిచేస్తున్న సుమారు 576 మంది కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడం ఆందోళనకరమన్నారు. వేతనాలు అందకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే సమయంలో కార్మికుల కొరతతో ప్రాజెక్టు నిర్వహణ, ప్రజలకు త్రాగునీటి సరఫరాపై కూడా ప్రభావం పడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్మికుల వేతనాల కోసం నెలకు సుమారు రూ.1.30 కోట్లు, ప్రాజెక్టు నిర్వహణ, మెయింటెనెన్స్ కోసం మరో రూ.50 లక్షలు అవసరమవుతున్నాయని తెలిపారు. గతంలో ఎల్అండ్‌టీ సంస్థ ద్వారా కార్మికులకు వేతనాలు సక్రమంగా చెల్లించేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు నిర్వహణను తిరిగి ఎల్అండ్‌టీ సంస్థకు లేదా ఆర్‌డీటీ సంస్థకు అప్పగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. లేదా ప్రభుత్వం ద్వారా తగిన ఏజెన్సీని ఏర్పాటు చేసి కార్మికులకు ప్రతినెలా వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### ఎంపీ పురంధేశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:** రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా రాజమహేంద్రవరంలో వారిని సత్కరించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

### ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ



**అంకుశం న్యూస్, నల్లమాడ,ఆగస్టు:20:** నల్లమాడ మండల కేంద్రంలోని అన్ని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ భాగంగా ఫర్టిలైజర్ దుకాణాల్లోని అన్ని రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది .అదేవిధంగా ఏ డీలర్ కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరకు ఎరువులను అమ్మ రాదని తెలియజేయడం జరిగింది అలా చేసినచో అటువంటి వారి మీద తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది అదేవిధంగా యూరియా అమ్మేటప్పుడు ఏ విధమైనటువంటి వేరే ఇతర వస్తువు అమ్మకుండా కేవలం రైతు ఆడిగినట్టు యూరియా మాత్రమే విక్రయించాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఫర్టిలైజర్ షాపుల్లోని వివిధ రకాల ఎరువులను శాంపుల్ తీసి క్వాలిటీ చెకింగ్ నిమిత్తం ల్యాబ్ లకు పంపడం జరిగింది అని తెలిపారు.

### మలక వేముల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర పరిధిలో ప్రపంచ దోమల దినోత్సవ అవగాహన ర్యాలీ



**అంకుశం న్యూస్,ముదిగుబ్బ, ఆగస్టు:20:** ముదిగుబ్బ మండలంలోని మలక వేముల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మలక వేముల క్రాస్ నందు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రపంచ దోమల దినోత్సవ అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించడం జరిగినది ర్యాలీ అనంతరం డాక్టర్ బి నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ దోమల అభివృద్ధి చెందే వాటి గురించి వాటిని నిర్మూలించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ప్రజల మీద ఉన్నదని ప్రతి శుక్రవారం గ్రామంలో ప్రజల సహకారంతో( ఫ్రైడే డ్రై డే) పగడ్బందీగా నిర్వహిస్తే దోమల నిర్మూలించవచ్చునని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలి అలాగే వేపాకు పొగ వేసుకుని దోమలు నివారించవచ్చునని డాక్టర్ నాగేంద్ర నాయక్ క్లుప్తంగా వివరించడం జరిగినది దోమలు పెరిగే ప్రదేశాలు క్షేత్రస్థాయిలో పూర్తిగా నిర్మూలించవచ్చు దోమలను అరికట్టవచ్చు గ్రామంలోని ప్రతి ఒక్కరూ వైద్య ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని తెలియజేశారు- జూన్ నుంచి నవంబర్ వరకు వర్షాలు సీజన్ ముందుకు వస్తుండడంతో ఇప్పటినుంచి దోమలు పెరిగే ప్రదేశాలు నిర్మూలించగలిగితే మలేరియా రహిత సమాజాన్ని నిర్మూలించవచ్చునని వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ మంజుల పిఎన్ రవిశంకర్ ఎం అలివేలమ్మ ఏఎన్ఎమ్స్ హెల్త్ అసిస్టెంట్ ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.